Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 190 శుక్రవారం 31-05-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# ముగిసిన ప్రచార పర్వం..

# చివరి దశలోని అభ్యర్థులు..

ఢిల్లీ: మార్చి 16న ప్రారంభమైన 18వ లోక్‌సభ ఎన్నికల కథ.. ఎట్టకేలకు తుది అంకానికి చేరుకుంది. ఇప్పటికే ఆరు దశల పోలింగ్ పూర్తికాగా.. చివరిదైన ఏడోదశ పోలింగ్ జూన్ 1న జరగనుంది. 8 రాష్ట్రాల్లోని 57 లోక్ సభ స్థానాలకు ఈ విడతలో ఎన్నికలు జరుగుతున్నాయి. 57 ఎంపీ స్థానాల్లో 904 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పంజాబ్ నుంచి అత్యధికంగా 328 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. ఆ తర్వాత యూపీలో 144 మంది , బిహార్‌లో 134 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇక ప్రధాని మోదీ బరిలో నిలిచిన వారణాసి నియోజకవర్గానికి.. ఏడో దశలోనే ఓటింగ్ జరగనుంది. దీంతో వారణాసి ఓటర్లను ఉద్దేశించి ప్రత్యేక సందేశం విడుదల చేశారు మోదీ. కాశీ నగరం భక్తి, శక్తి , విరక్తికి నిదర్శనమన్న మోదీ.. జూన్ 1వ తేదీన కాశీ ఓటర్లు కొత్త రికార్డు సృష్టించాలని పిలుపునిచ్చారు.

వారణాసిలో ప్రధాని మోదీపై.. కాంగ్రెస్ కీలక నేత అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. దీంతో కాశీలో పోలింగ్ పై ఆసక్తి నెలకొంది. అలాగే బీజేపీకి చెందిన సినీ నటి కంగనా రనౌత్, కాంగ్రెస్ నుండి విక్రమాదిత్య సింగ్ మండి నుండి బరిలో ఉన్నారు. గోరఖ్‌పూర్ నుంచి బీజేపీ అభ్యర్థి రవికిషన్, సమాజ్‌వాదీ అభ్యర్థి కాజల్ నిషాద్ మధ్య పోటీ నెలకొంది. హమీర్‌పూర్ నుంచి బీజేపీ తరఫున అనురాగ్ ఠాకూర్, కాంగ్రెస్ తరఫున సత్యపాల్ సింగ్ బరిలో ఉన్నారు.ఇక బీజేపీకి గట్టి పోటీ ఇచ్చే బెంగాల్ రాష్ట్రంలోని డైమండ్ హార్బర్‌లో టీఎంసీ అభ్యర్థి అభిషేక్ బెనర్జీ, బీజేపీ అభ్యర్థి అభిజిత్ దాస్ మధ్య పోటీ నెలకొంది. బీహార్‌లోని పాటలీపుత్ర స్థానం నుంచి లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మిసా భారతి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇక చివరివిడత బరిలో

నిలిచిన 904 మందిలో 199 మందికి అంటే 22శాతం మందికి నేర చరిత్ర ఉందని చెబుతోంది.. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక. ఈ ఎన్నికల్లో బీజేపీకి 200కు మించి స్థానాలు వచ్చే అవకాశమే లేదని లెక్కలు వేస్తోంది కాంగ్రెస్. బీజేపీ మాత్రం 400 స్థానాలు తగ్గేదే లేదని అంచనా వేస్తోంది. పార్టీలు హెూరాహెూరీగా భావిస్తున్న ఈ ఎన్నికలను.. ప్రజలు మాత్రం సీరియస్‌గా తీసుకున్నట్లు కనిపించడం లేదు. గత ఆరు విడతల్లో నమోదైన పోలింగ్గే అందుకు నిదర్శనం. తొలి దశలో 66.14 శాతం ఓటింగ్ నమోదైంది. ఆ తర్వాత రెండో విడతలో 66.71 శాతం, మూడో దశలో 65.68 శాతం, నాలుగో దశలో 69.16 శాతం, ఐదో దశలో 62.2 శాతం, ఆరో విడత పోలింగ్‌లో 61.98 శాతం పోలింగ్ నమోదైంది. మరోవైపు ఇప్పటికే ఆరు దశల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన ఈసీ.. ఇప్పుడు చివరి దశ ఎన్నికలను కూడా అదే విధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. మొత్తంగా రెండు నెలలకు పైగా కొనసాగిన సుదీర్ఘ ఎన్నికల ప్రక్రియ.. జూన్ 4న ఎన్నికల ఫలితాలతో పూర్తి కానుంది.సార్వత్రిక ఎన్నికల ఘట్టం తుది అంకానికి చేరింది. గురువారంతో ఏడోది, చివరి దశ లోక్‌సభ ఎన్నికల ప్రచార ఘట్టానికి తెరపడింది.




దీంతో రెండు నెలలుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ జూన్ ఒకటో తేదిన జరిగే ఏడో దశ పోలింగ్ తో పూర్తి కానుంది. ఏడు రాష్ట్రాలలోని 57 లోక్‌సభ సీట్లకు ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 904 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఏడో దశలో యూపీలో13 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగున్నాయి. బీహార్‌లోని 8, పశ్చిమ బెంగాల్‌లో 9, జారండ్ 3, పంజాబ్ 13, హిమాచల్ ప్రదేశ్ 4, ఒడిశా 6 లోక్ సభ స్థానాలతో పాటు 42 అసెంబ్లీ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. అటు కేంద్ర పాలిత ప్రాంతం చండీఘర్‌కు ఈ విడతతోనే ఎన్నికల ప్రక్రియ పూర్తవుతోంది.ప్రధాని మోదీ పోటీ చేస్తున్న వారణాసి లోక్‌సభ స్థానంపై ఎక్కువగా చర్చ జరుగుతోంది. మోదీ ఇక్కడ నుంచి మూడోసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఇది కాకుండా, బీజేపీకి చెందిన సినీ నటి కంగనా రనౌత్, కాంగ్రెస్ నుంచి విక్రమాదిత్య సింగ్ మండి నుండి బరిలో ఉన్నారు.

గోరఖ్‌పూర్ నుంచి బీజేపీ అభ్యర్థి రవికిషన్, సమాజ్‌వాదీ అభ్యర్థి కాజల్ నిషాద్ మధ్య పోటీ నెలకొంది. హమీర్‌పూర్ నుంచి బీజేపీ తరఫున అనురాగ్ ఠాకూర్, కాంగ్రెస్ తరఫున సత్యపాల్ సింగ్ రైజాదా బరిలో ఉన్నారు. డైమండ్ హార్బర్ నుంచి టీఎంసీ అభ్యర్థి అభిషేక్ బెనర్జీ, బీజేపీ అభ్యర్థి అభిజిత్ దాస్ మధ్య పోటీ నెలకొంది. బీహార్‌లోని పాటలీపుత్ర స్థానం నుంచి లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మిసా భారతి పోటీ చేస్తున్నారుజూన్ 1 జరిగే ఎన్నికలతో దేశ వ్యాప్తంగా 543 స్థానాలకు ఎన్నికల ప్రక్రియ పూర్తవుతోంది. ఇందులో గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ స్థానం ఏకగ్రీవం కావడంతో 542 లోక్ సభ సీట్ల ఫలితాలను జూన్ 4న ఎన్నికల కమిషన్ ప్రకటించనుంది . మొత్తంగా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఈ శనివారంతో ఎన్నికల క్రతువు పూర్తవుతోంది. ఏప్రిల్ 19వ తేదీన ప్రారంభమైన మొదట దశ పోలింగ్.. జూన్ 1 జరిగే ఏడో విడత పోలింగ్‌తో మొత్తం 542 స్థానాలకు ఎన్నికలు పూర్తవుతాయి

## రాజముద్ర, తెలంగాణ తల్లి విగ్రహం మార్పులపై అసెంబ్లీలో చర్చిస్తాం - రేవంత్



హైదరాబాద్: మరోవైపు రాష్ట్రంలో లోగో లొల్లి ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లోగో మార్పు వ్యవహారానికి రాజకీయ రంగు పులుముకుంది. అది రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ బీఆర్ఎస్ గా మారింది. కాకతీయ కళాతోరణం, చార్మినార్ ను లోగో నుంచి తొలగించాలని సర్కారు భావిస్తోందని బీఆర్ ఎస్ ఆరోపించింది.ఈ నేపథ్యంలో సచివాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ, . రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయం జరిగిందని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు వెల్లడించారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు.. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు.జయ జయహే తెలంగాణ గేయాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.అదే వేడుకల్లో జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని సీఎం చెప్పారు. రాష్ట్ర గీతంపై సచివాలయంలో గురువారం సాయంత్రం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

మిగతా 2లో

## దశాబ్దాల తర్వాత పూర్తి మెజారిటీతో ప్రభుత్వం వస్తోంది

- పేదల సంక్షేమంలో గురు రవిదాస్ నాకు స్ఫూర్తి - సైన్యాన్ని ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్
- వికసిత్ భారత్ కోసం ప్రజల ఆశీస్సులు నాకే - చివరి ప్రచార సభలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు




హెూషియార్‌పూర్(పంజాబ్): దశాబ్దాల తర్వాత కేంద్రంలో పూర్తి మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటుకు సమయం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. ఆధ్యాత్మిక గురువు రవిదాస్‌ను స్మరిస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయడానికి తనకు ఆయనే స్ఫూర్తిదాయకుడని మోడీ తెలిపారు. ఏడు దశల ఎన్నికల ప్రచారం ముగింపు రోజున ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగిస్తూ గడచిన పదేళ్లలో దేశం ఎవరూ ఊహించనంత అభివృద్ధిని సాధించిందని తెలిపారు. పేదల సంక్షేమమే తన ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతగా ఆయన ప్రకటించారు.ఇదే తాను గురు రవిదాస్ నుంచి పొందిన అతి గొప్ప స్ఫూర్తని ఆయన చెప్పారు. జలంధర్, హెూషియార్‌పూర్ ప్రజలకు ఉపయోగపడే ఆదంపూర్ విమానాశ్రయానికి గురు రవిదాస్ పేరు పెట్టాలన్నదే తన ఆకాంక్షని ఆయన చెప్పారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఇదే తన చివరి ప్రచార సభని మోడీ తెలియచేస్తూ హెూషియార్‌పూర్‌ను చిన్న కాశీగా పిలుస్తారని, ఇది గురు రవిదాస్ తపోభూమి అని

మిగతా 2లో

## ఉద్దేశపూర్వకంగానే రాజముద్ర మార్పు: కేటీఆర్

- చార్మినార్‌కు కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు
- అధికారిక ముద్ర మార్పును నిరసిస్తూ చార్మినార్ వద్ద ధర్నా
- రాజముద్ర నుంచి చార్మినార్‌ను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- హైదరాబాద్ ఐకాన్‌గా చార్మినార్ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిందన్న కేటీఆర్
- కేసీఆర్ పెట్టిన గుర్తులు మార్చాలని చూస్తున్నారంటూ రేవంత్‌పై మండిపాటు



హైదరాబాద్: రాజకీయ కుట్రతోనే కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా రాజముద్రను మార్పు చేయాలని నిర్ణయించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. తెలంగాణ అధికారిక ముద్ర మార్పును నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలతో కలిసి చార్మినార్ వద్ద ఆయన ధర్నాకు దిగారు. రాజముద్ర నుంచి చార్మినార్‌ను తొలగించడానికి కుట్ర జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ అనగానే మొదట గుర్తొచ్చేది హైదరాబాద్, చార్మినార్ అని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ ఐకాన్‌గా చార్మినార్ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిందన్నారు. నాడు ఎన్టీఆర్ కాకతీయ కళాతోరణం ప్రతిమను ట్యాంక్‌బండ్‌కు ఇరువైపులా పెట్టారని గుర్తు చేశారు.

## రుద్రమ్-2 యాంటీ రేడియేషన్ మిసైల్ పరీక్ష విజయవంతం

-30 ఎమ్‌కే-1 యుద్ధ విమానం నుంచి మిసైల్ ప్రయోగం

- ప్రమాణాలకు అనుగుణంగా క్షిపణి చోదక, నియంత్రణ, మార్గదర్శక వ్యవస్థలు
- రుద్రమ్‌తో శత్రుదేశ రాడార్, కమ్యూనికేషన్, గగనతల రక్షణ వ్యవస్థల నిర్వీర్యం



ఢిల్లీ: దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి యాంటీ రేడియేషన్ మిసైల్ రుద్రమ్-2 ను డీఆర్‌డీఓ బుధ వారం విజయవంతంగా పరీక్షించింది. మిసైల్ చోదక వ్యవస్థ, నియంత్రణ, మార్గదర్శక వ్యవస్థలు ఆశించిన రీతిలో పనిచేశాయని డీఆర్‌డీఓ నెట్టింట పేర్కొంది. సు-30 ఎమ్‌కే-1 నుంచి ఈ మిసైల్ ను ప్రయోగించారు. ధ్వని వేగానికి రెండు రెట్ల స్పీడుతో క్షిపణి ప్రయాణిస్తుందని డీఆర్‌డీఓ పేర్కొంది.

## కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా



ఢిల్లీ: మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటోన్న దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రెగ్యులర్ బెయిల్ కోసం దిల్లీ కోర్టును ఆశ్రయించారు. అలాగే వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలంటూ మరో పిటిషన్ వేశారు. వీటిపై జరిగిన వాదనల్లో భాగంగా ఆయన అభ్యర్థనలను ఈడీ వ్యతిరేకించింది. ఎన్నికల వేళ విస్తృత ప్రచారం నిర్వహించకుండా ఆయన ఆరోగ్యమేమీ అడ్డంకిగా మారలేదని వెల్లడించింది. ఇది ఇలా ఉంటే మనీ లాండరింగ్ కేసులో మార్చి 21న కేజ్రీవాల్ అరెస్టయిన సంగతి తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానం షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరుచేసింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజుల పాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఇటీవల సుప్రీంను ఆశ్రయించారు.

# రాజముద్ర, తెలంగాణ తల్లి విగ్రహం మార్పులపై అసెంబ్లీ లో చర్చిస్తాం - రేవంత్

నిర్వహించారు. ఈ సమావేశానికి కవి అందెశ్రీ, మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి, కాంగ్రెస్ మిత్ర పక్ష నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు.%జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సీఎం ప్రకటించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని చెప్పారు.కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించామని.. అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని కూడా నిర్ణయించామని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సీఎం చెప్పారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు.తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు.

# ఆవిర్భావ సంబురం! పదేళ్ల పండుగకు సన్నాహాలు

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 2024 జూన్ 2వతేదీ నాటికి పదేళ్లు పూర్తి కానుంది. ఈ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడంలో తమదైన ముద్ర వేయాలని ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం, మరో వైపు బీఆర్‌ఎస్ పార్టీ హడావుడి చేస్తున్నాయి. పోటాపోటీగా ఉత్సవాలు నిర్వహణకు సిద్ధమవుతున్నాయి. ఈ సారి జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు తెలంగాణ అంతటా హీట్ పుట్టించనున్నాయి. ప్రధానంగా కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తనదైన ముద్ర వేయాలని చూస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ అధికారిక గేయాన్ని, అధికారిక చిహ్నంలో మార్పులు చేస్తూ ఆర్భాటం చేస్తోంది. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష పార్టీ రచ్చ చేస్తోంది.%తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండులో ఘనంగా కార్యక్రమం చేపడుతుండగా, మరో వైపు ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ కూడా తెలంగాణ భవన్లో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో అధికారికంగా రాష్ట్రప్రభుత్వం, మరోవైపు ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పోటాపోటీగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించనున్నాయి. దశాబ్ది ఉత్సవాల శోభతో తెలంగాణ రాష్ట్రం కళకళలాడనుంది.తెటలంగాణ రాష్ట్ర అకాంక్షను నెరవేర్చిన ఇండియా కూటిమి అధినేత్రి, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీని వేడుకలకు రావాలని సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లి ఆహ్వానించారు. తెలంగాణ ప్రజల చిరకాలవాంఛ అయిన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులోఆమె చొరవ, కృషిపై ప్రజల్లో ఉన్న అభిమానం, ఆదరణ గురించి వివరించారు. సోనియా వేడుకలకు రావడానికి అంగీకరించినట్లు రేవంత్ తెలిపారు.%సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్సులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ కోసం ఉద్యమకారులను సైతం సన్మానించాలని రేవంత్ సర్కారు నిర్ణయించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పరేడ్ మైదానంలో సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. గన్‌పార్క్ అమర వీరుల స్థూపం వద్ద సీఎం నివాళులర్పించి, పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ గీతాన్ని ఆవిష్కరిస్తారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా పోలీసు కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. అందుకు తగ్గట్టుగానే భారీ ఎత్తున వేదికను సిద్ధం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన కార్యకర్తలను ప్రభుత్వం తరపున సన్మానించనున్నారు. వేడుకల కోసం పోలీస్ శాఖతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు పరేడ్ గ్రౌండ్ లో రిహార్సల్స్ నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కోసం భద్రతా బలగాలు కొన్ని వారాలుగా రిహార్సల్స్ చేస్తున్నాయి. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు ఆక్టోపస్ బలగాలు, టీఎస్‌ఎస్పీ బెటాలియన్, ఏఆర్, కేంద్ర సాయుధ బలగాలకు చెందిన సిబ్బంది పాల్గొంటున్నారు.మరోవైపు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలను భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జూన్ ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు మూడు రోజుల పాటు వేడుకలు ఘనంగా జరగనున్నాయి. జూన్ ఒకటో తేదీన గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అమరజ్యోతి వరకు సాయంత్రం 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ రెండో తేదీన హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో వేడుకల సభ నిర్వహిస్తారు. పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది.

# చెరువులో అక్రమంగా తుమ్మచెట్ల నరికివేత

**-భారీ వృక్షాలు నేల మట్టం**
**-సుమారు రూ.లక్షలో కలప అమ్మకం**
**-మితిమీరిన కలప స్మగ్లర్లు**
**-పట్టింపు లేని ఇరిగేషన్,పారెస్ట్ అధికారులు**





**తొలిఅక్షరం/నర్సింహులపేట,మే30:**నర్సింహులపేట మండలంలోని నర్సింహులపేట బంధం చెరువు,ఎర్ర లచ్చయ్య బంజర కుంటలో యథేచ్ఛగా తుమ్మ చెట్లను కలప స్మగ్లర్లు నరికివేసిన సంఘటన చోటుచేసుకుంది.మండలంలో కలప స్మగ్లర్లు ఆగడాలకు అడ్డులేకుండా పోయింది.పర్యావరణ పరిరక్షణ కోసం గత ప్రభుత్వాలు పోషించిన చెట్లను.. తెగనరికి విలువైన కలపను అక్రమంగా అమ్ముకుంటూ జేబులు నింపుకొంటున్నారు.దీనిని అడ్డుకోవాల్సిన అధికారులు వారికే అండగా నిలుస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాలను కాపాడుకునేందుకు గత ప్రభుత్వాలు తుమ్మ చెట్ల పెంపకాన్ని చేపట్టాయి.అవి భారీగా పెరిగాయి.ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా స్థానిక చెరువులో ఉన్న తుమ్మ చెట్లను కొందరు వాటిని విక్రయించి సొమ్ము చేసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.పంచాయతీ తీర్మానం లేకుండానే తుమ్మ చెట్లను కొందరు కలప స్మగ్లర్లు నరికి సొమ్ము చేసుకుంటున్నారు.పగలు కూలీలు,మిషనరీలతో చెట్లు నరికివేత,సాయంత్రం 6గంటల తర్వాత కలపను ట్రాక్టర్ల ద్వారా టింబర్ డిపోకు తరలిస్తున్నారు. సుమారు రూ.లక్షలో కలప అమ్మకం జరిగినట్లు తెలుస్తోంది.

**కలెక్టర్ నోటిఫికేషన్ తప్పనిసరి:**

చెరువులో చెట్లను విక్రయించడానికి నిబంధనల మేరకు కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంటుంది. తొలుత పంచాయతీలో తీర్మానం చేసి,ఆ కాపీని నీటిపారుదల శాఖాధికారులకు పంపాలి.వారు ఆయా ప్రతిపాదనలను కలెక్టర్‌కు నివేదించాలి.అనంతరం ఆయన నోటిఫికేషన్ జారీచేసి అధిక మొత్తంలో టెండర్ వేసిన వ్యక్తికి చెట్లను అమ్ముకునేందుకు అనుమతులిస్తారు.కానీ నర్సింహులపేట బంధం చెరువు,ఎర్ర లచ్చయ్య బంజర కుంట గ్రామంలో నిబంధనలు అమలుకావడం లేదు.

**కన్నెత్తి చూడని అధికారులు:**

ంధం చెరువు,ఎర్ర లచ్చయ్య బంజర కుంటలో జరుగుతున్న చెట్ల నరికివేత,దుంగల అక్రమ తరలింపు వ్యవహారంపై అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదనీ స్థానికుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న చెరువులో పెద్దఎత్తున అక్రమాలు జరుగుతున్నా ఆ శాఖాధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీనిపై పలు అరోపణలు వ్యక్తమవుతున్నాయి.వీటి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.లక్షలో ఉంటుందని, అక్రమంగా చెట్లు నరికిన,విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అటవీ,నీటిపారుదల, రెవెన్యూ అధికారులను కోరారు.అధికారుల ముసుగులో చెరువులో ఉన్న వృక్షసంపదను అక్రమంగా నరికిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు తెలిపారు.

## కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్



హైదరాబాద్ :కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. ఎన్నికల ప్రక్రియలో భాగం గా అభ్యర్థుల భవితవ్యం తేలడానికి ఇక కేవలం ఐదు రోజులు మాత్రమే మిగిలింది. ఈనెల 13 తేదీ నుంచి ప్రధాన పార్టీలతో పాటు అభ్యర్థుల్లో నెలకొన్న టెన్షన్ అంతా జూన్ 4వ తేదీతో పో నుంది. 04వ తేదీ (మంగళవారం) మధ్యాహ్నానికే ఇంచుమించు ఫలితాలన్నీ తేలిపోనున్నా యి. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపిల మధ్య పో రు జరగ్గా ఎపిలో ప్రధాన పోటీ టిడిపి,- జనసేన,- బిజెపిల కూటమి, వైసిపిల మధ్య నడిచింది. దే శంలో కొన్నిచోట్ల రేపు 7వ విడత (చివరి) ఎన్నికలు జరుగనుండగా 04వ తేదీన దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఫలితాలతో పాటు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఫలితాలను ఈసీ ప్రకటించనుంది. ఈ నేపథ్యంలోనే జూన్ 01వ తేదీ సాయంత్రం నుం చి ఎగ్జిట్‌ఫోల్స్ వెలువడనున్నాయి. దేశంలో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి, ఏయే రాష్ట్రాల్లో ఏ యే పార్టీలు చక్రం తిప్పుతాయో సర్వేలతో ఆ యా సంస్థలు వెలువరించనున్నాయి. దేశవ్యాప్తంగా కాంగ్రెస్, బిజెపిలు అధికారం కోసం పో టీ పడుతుండగా పలు రాష్ట్రాల్లోనూ ఈ రెండు పార్టీల మధ్య ప్రధాన పోరు జరిగిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఎవరి అంచనాలు వారికి ఉండడంతో పాటు ఎ వరి ధీమా వారికి ఉంది. గెలిచే వారికి ఓడిపో తామనుకునే వారికి సైత భయం పట్టుకోవడం విశేషం. ఈనెల 13వ తేదీన పోలింగ్ జరిగినప్ప టి నుంచి అభ్యర్థులతో పాటు, సాధారణ ప్రజ ల్లో కూడా ఎవరు గెలుస్తారన్న టెన్షన్ నెలకొం ది. పోలింగ్ పూర్తికాగానే అభ్యర్థులు విశ్రాంతి పేరుతో విదేశాలు, ఇతర రాష్ట్రాలకు ఫ్యామిలీతో వెళ్లిపోయారు. కొంత టెన్షన్ తగ్గించుకోవడంతో పాటు ఎన్నికల ప్రచారంలో అలుపెరగకుండా తిరగడంతో కాస్త సేద తీర్చుకోవడానికి చాలామంది అభ్యర్థులు టూర్‌లకు వెళ్లారు. ఇప్పుడిప్పుడే తిరిగి అందరూ తమ నియోజకవర్గాలకు వస్తున్నారు. కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవడంలోనూ, బూత్‌ల వారీ పోలింగ్ అంచనాలు, తమకు వస్తాయనుకునే ఓట్ల విషయంలోనూ ఇప్పటికే పలు పార్టీలతో పాటు అభ్యర్థులు లెక్కలు వేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల అభ్యర్థుల్లో ధీమా కనిపిస్తోంది.కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు కూడా తమకు ఎన్ని ఓట్లు వస్తాయి, ప్రధాన అభ్యర్థులకు ఎవరికీ నష్టం తెస్తాయన్న అంచనాల్లో ఉన్నారు. కనీసం పరువుదక్కే విధంగా తమకు ఓట్లు వస్తాయా లేదా అనే విధంగా కూడా ఆలోచించుకుంటున్నారు. ఇలా తెలంగాణ, ఎపిలోనూ అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ పేపర్‌లో భద్రపరిచారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 10 నుంచి 14 సీట్లు వస్తాయని ఆ పార్టీ అంచనా వేస్తుండగా బిజెపి సైతం 6 నుంచి 9 సీట్లకు తగ్గకుండా వస్తాయని భావిస్తుంది. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా పోలింగ్ సరళిని సమీక్షించుకున్న అభ్యర్థులు, పార్టీలు వచ్చేనెల 04వ తేదీన తమ భవితవ్యం గురించి ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలే తమకు శ్రీరామరక్షణగా నిలుస్తాయని భావిస్తున్నారు. ఇక బిజెపి పార్టీ మాత్రం దేశవ్యాప్తంగా మోడీకి ఉన్న ఆదరణే తమకు అధికంగా సీట్లు రావడానికి కారణమవుతుందని భావిస్తోంది. ఇక బిఆర్‌ఎస్ కూడా గత పదేళ్లలో తాము చేపట్టిన అభివృద్ధితో పాటు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో మాట తప్పిందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లామని అదే తమ అభ్యర్థులను గెలిపిస్తుందని బిఆర్‌ఎస్ పార్టీ ఆశిస్తోంది. ఇలా ఎవరికీ వారే గెలుపుపై ధీమాను వ్యక్తం చేస్తూ తమ కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపుతున్నారు.

## రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షం

హైదరాబాద్ :భానుడి భగభగలతో దేశమంతా అగ్నిగోళంలా మండుతున్న వేళ భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వ్యవసాయరంగానికి చల్లని కబురు అందించింది. నైరుతి రుతుపవనాలు గురువారం నాడు కేరళను తాకినట్లు ప్రకటించింది. ఇవి వేగంగా కదులుతూ ఈశాన్య రాష్ట్రాల వైపు విస్తరించినట్లు వెల్లడించింది. మూడు, నాలుగు రోజుల్లో రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించే అవకాశమున్నట్లు పేర్కొంది. ఏపిలోని రాయలసీమ మీదుగా జూన్ ఐదవ తేదినాటికి తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించనున్నట్టు అంచనా వేసింది. అయితే దాని కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు ఈశాన్య రాష్ట్రాలను తాకడానికి రెమాల్ తుపాను కారణమని వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు. సాధారణ పరిస్థితులకంటే ఒక రోజు ముందుగానే మే 31 నాటికి కేరళను నైరుతి రుతుపవనాలు తాకుతాయని ఐఎండీ అంచనా వేయగా, ఐంఎండి అంచనాలకంటే మరింత వేగంగా ఒక రోజు ముందుగానే ఇవి ప్రవేశించాయి. లానినా అనుకూల పరిస్థితులు, భూమధ్యరేఖ వద్ద పసిఫిక్ మహాసముద్రం చల్లబడడం ఆగస్టు-సెప్టెంబరు నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.దీని వల్ల ఈ రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షం కురుస్తుందని గత నెలలో అంచనా వేసింది. వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. 1951 నుంచి 2023 వరకు ఎల్‌నినో తర్వాత లానినా వచ్చిన సందర్భాల్లో భారత్‌లో తొమ్మిదిసార్లు మంచి వర్షాలు కురిశాయని తెలిపింది. అందుకు అనుగుణంగానే ఈ ఏడాది రుతుపవనాల కదలిక ఉందని వివరించింది .ఇదిలా ఉండగా, మన దేశంలో 52శాతం నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారంగా ఉంది. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి 40శాతం దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతుపవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. నైరుతి రుతుపవనాలు ముందుగా కేరళను తాకిన సందర్భాలు అరుదుగానే ఉన్నాయి. భారత వాతవరణ శాఖ గణంకాల ప్రకారం కేరళలో రుతుపవనాలు ప్రవేశించే సమయం గత 150 సంవత్సరాలుగా మారుతూనే ఉంది. మొదటిసారి ముందుగా 1918లో మే 11నే ప్రవేశించాయి. అత్యంత ఆలస్యంగా 1972 జూన్ 18న ప్రవేశించాయి. ఇక గతేడాది జూన్8న, 2022లో మే 29న, 2021లో జూన్ 3న, 2020లో జూన్1న నైరుతి రుతుపవనాలు కేరళ తీరానికి తాకాయి.

# దశాబ్దాల తర్వాత పూర్తి మెజారిటీతో ప్రభుత్వం వస్తోంది

చెప్పారు. వారణాసి నుంచి తాను ఎంపీగా ఉన్నానని, గురు రవిదాస్ ఇక్కడ జన్మించారని, అందువల్ల ఈ పుణ్యభూమి తన ఎన్నికల ప్రచారాన్ని ముగించడం గర్వకారణమని ఆయన తెలిపారు.కాంగ్రెస్, ఇండియా కూటమిపై ఆరోపణలు గుప్పిస్తూ సర్జికల్ స్ట్రైక్‌కు వారు సాక్ష్యాలు అడిగారని, సైన్యం గ9ఉరించి వారు ఏనాడూ ఆలోచించలేదని అన్నారు. ఆ పార్టీలు అధికాంలో ఉండగా ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేశాయని ఆయన విమర్శించారు. అవినీతిలో కాంగ్రెస్ డబుల్ పిహెచ్‌డి చేసిందని ఆయన ఆరోపించారు. పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్‌పై కూడా ఆయన ధ్వజమెత్తారు. పరిశ్రమలు, వ్యవసాయాన్ని ఆ పార్టీ నాశనం చేసిందని ఆయన ఆరోపించారు. వికసిత్ భారత్ స్వప్నం కోసం ప్రతి భారతీయుడు కట్టుబడి ఉన్నారని, ప్రజలు తనకు ఆశీస్సులు అందచేస్తున్నారని ప్రధాని తెలిపారు. జూన్ 1న పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాలకు ఏడవ దశ ఎన్నికలలో పోలింగ్ జరగనున్నది.శనివారం పోలింగ్ నేపథ్యంలో తన నియోజకవర్గం వారణాసి ఓటర్లకు ప్రధాని మోడీ గురువారం ఓ సందేశం వెలువరించారు. ఈ ఎన్నికలు కేవలం నవకాశీ నిర్మాణం కోసమే కాదు, సంపన్న భారతదేశ ఆవిష్కరణకు అని తెలిపారు. జూన్ 1వ తేదీన జరిగే ఎన్నికల్లో కాశీ ప్రజలు సరికొత్త రికార్డును సృష్టించాల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసికి ప్రధాని మోడీ 2014 నుంచి ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నవిత్రస్థలానికి ప్రాతినిధ్యం వహించడం అంటే సాధారణ విషయం కాదని, కేవలం ఇది ఆ బాబా కాశీ విశ్వనాథుడి అపారదయతోనే సాధ్యమయ్యే విషయం అని తేల్చిచెప్పారు.ఈ క్షేత్రానికి ఎనలేని విలువ ఉంది. తనకు సంబంధించి ఈ నగరం ఆధ్యాత్మికత, భక్తి , శక్తి, సేవాదృకథపు నిలయం . కాశీ సాంస్కృతిక వేదిక. ఈ విషయంలో ప్రపంచానికి ఓ రాజధాని, సంగీత స్థలి, ఇక్కడి నుంచి సేవాభాగ్యం దక్కడం తనకు దక్కిన అదృష్టం అన్నారు. గత పది సంవత్సరాల వ్యవధిలో ఈ ప్రాంతం అన్ని విధాలుగా విలసిల్లిందన్నారు, యువజన సంక్షేమానికి పట్టుగొమ్మ అయింది.

పలు అంశాలలో ఇక్కడి ప్రజల ఉత్సాహం ఉత్తేజం తనను కదిలించివేసిందన్నారు. కాశీని మరింతగా ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లేందుకు తాను కంకణం కట్టుకున్నానని, ఈ ఎన్నికలలో అత్యధిక సంఖ్యలో ఓటర్లు బార్లు తీరి ఓటేస్తే ఇది మరింత సాధ్యం అవుతుందన్నారు.

## తెలంగాణలో కొత్తగా 27 రకాల బీర్లు

**కొత్తగా ఐదు కంపెనీలకు కాంగ్రెస్ సర్కారు అనుమతి**
**వీటిలో క్రాఫ్ట్ బీర్లే అధికం**
**రాష్ట్రంలో బీర్ల కొరతను**
**అధిగమించేందుకే అన్న ఎక్సైజ్‌శాఖ**




తెలంగాణలో కొత్తగా 27 రకాల బీర్లు రాబోతున్నాయి. దీనికోసం ఇప్పటికే కొత్తగా ఐదు బీర్ల తయారీ కంపెనీలకు ఈ ఏడాది రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ అనుమతులు కూడా మంజూరు చేసింది. అయితే, వీటిలో అధికంగా క్రాఫ్ట్ బీర్లే ఉన్నట్లు సమాచారం. తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ కొత్తగా అనుమతులు ఇచ్చిన కంపెనీల్లో టాయిట్ బ్రేవరీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎక్సోటికా లిక్కర్ ప్రైవేట్ లిమిటెడ్, మౌంట్ ఎవరెస్ట్ లిమిటెడ్, లీలాసన్స్ ఆల్కా బేవ్ ప్రైవేట్ లిమిటెడ్, సోం డిస్టిలరీస్ అండ్ బేవరేజెస్ ఉన్నాయి. ఇక ఎక్సైజ్‌శాఖ కొత్తగా అనుమతులు ఇచ్చిన కంపెనీల్లో ఒకటైన 'లీలాసన్స్ ఆల్కా బెవ్' సంగారెడ్డి జిల్లాలోని మల్లేపల్లిలో బీర్లను తయారు చేస్తుంది. ఇదే కంపెనీ ఏపీలో 'ట్రెడిషనల్ ఎక్సలెన్స్ ఇన్ క్వాలిటీ' అనే కంపెనీ పేరుతో బీర్లు విక్రయిస్తోంది. అలాగే చెన్నైలో 'సెయింట్ పాట్రిక్స్' పేరుతో మద్యం బీర్లు రూపొందిస్తోంది. కాగా, ఈ కంపెనీ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందినది. 'అమెరికన్ బ్రూవ్ క్రాఫ్ట్ లిమిటెడ్ (ప్రై)'తో ఈ కంపెనీ టైఅప్ అయినట్లుగా తెలుస్తోంది.'బ్లాక్ బస్టర్' పేరుతో నాలుగు ఫ్లేవర్లలో బీర్లను ఈ సంస్థ తయారు చేస్తోంది. కాగా తెలంగాణలో మాత్రం రెండు బ్రాండ్లను మాత్రమే అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొంది. అలాగే ఎక్సోటికా లిక్కర్ ప్రై. లి. కంపెనీ కూడా సంగారెడ్డి జిల్లా మల్లేపల్లిలో బీర్లను తయారు చేస్తున్నట్లు దరఖాస్తు చేసుకుంది. ఇదిలాఉంటే.. రాష్ట్రంలో ఉన్న బీర్ల కొరతను తగ్గించేందుకు కొత్తగా బీర్ల కంపెనీలకు అనుమతులు ఇచ్చామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ వెల్లడించింది.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# వెక్కిరిస్తున్న ఖాళీలు




## -అరకొర వసతులు

## -జూన్ 3 నుండి బడి బాటకు ఆదేశాలు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే30:**వెక్కిరిస్తున్న ఖాళీలు, సరిపోని సౌకర్యాల మధ్య మరో విద్యా సంవత్సరానికి శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా వచ్చే నెల 3 నుండి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 'బడిబాట' కార్యక్రమం నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేస్తూ ఇందులో చేపట్టాల్సిన కార్యక్రమాల కార్యాచరణ ప్రణాళిక కూడా నిర్దేశించింది. రెండు దశలుగా కొనసాగనున్న బడి బాట లో భాగంగా జూన్ 3న గ్రామాల్లో వివిధ గ్రామ సంఘాలతో సమావేశం నిర్వహించిన అనంతరం స్వయం సహాయక సంఘాలు,ఉపాధ్యాయులు,గతంలో చదివిన విద్యార్థులతో ర్యాలీ నిర్వహించనున్నారు. 4న గ్రామ విద్యా రిజిస్టర్ లో మార్పులు చేర్పులకోసం ఇంటింటి సందర్శన చెయ్యాలి.5తేదీ నుంచి 10 దాకా ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల నమోదు కోసం కరపత్రాలు, బ్రోచర్లతో ఇంటింటి ప్రచారం నిర్వహించి నమోదు కాని, మధ్యలో మానేసిన విద్యార్థులను గుర్తించాలి.11న గ్రామ సభ నిర్వహించి గత వారం రోజుల ప్రగతి సమీక్షించాలి. పునః ప్రారంభం రోజు 12 తేదీన పాఠశాల సంసిద్ధత కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను తీర్చిదిద్దాలి.ప్రజా ప్రతినిధులతో సహా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి ఉచిత పుస్తకాలు పంపిణీ చేయాలి.13న అభ్యాసనాభివృద్ధి దినంగా జరపాలి.14న ప్రాథమిక పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం, ఉన్నత పాఠశాలల్లో బాల సభలు నిర్వహించాలి.15న శారీరిక సమస్యలున్న వారికోసం, బాలికా విద్య కోసం కార్యక్రమాలుంటాయి.18న డిజిటల్ తరగతులపై అవగాహనా కార్యక్రమాలు,19 న క్రీడా దినోత్సవంతో కార్యక్రమాలు ముగుస్తాయి.ప్రణాళిక బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం సమస్యలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి.

**వెక్కిరిస్తున్న ఖాళీలు:**
జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఖాళీలు వెక్కిరిస్తున్నాయి.గత కొన్నేళ్లుగా పోస్టుల భర్తీ, ప్రమోషన్లు లేక పలు పాఠశాలలు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయి.ప్రమోషన్లు లేని కారణంగా ప్రాథమిక పాఠశాలల నుంచి అర్హులైన ఎస్జిటీ లను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లోకి డెప్యూటేషన్ పై పంపాల్సిన పరిస్థితి.గత ఏడాది కూడా ఇదే తంతు కొనసాగింది. ఇక ప్రాథమిక,ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయుడు సెలవు పెడితే మరో పాఠశాల నుంచి రావాల్సిన అవసరం ఉంది.నిర్మల్ జిల్లాలో మండల స్థాయి అధికారుల కొరత కూడా పట్టి పీడిస్తోంది. జిల్లాలో ఏడెనిమిది మండలాలకు కలిపి ఒకే ఎం ఈ ఓ ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఈ స్థితిలో పర్యవేక్షణ ఎలా సాగుతుందో అవగతం అవుతుంది. ఉన్న ఉపాధ్యాయులకు కూడా అదనపు పనులు అప్పగిస్తున్న నేపథ్యంలో బోధన కు ఆటంకం అవుతోంది.

**అరకొర వసతులతో సతమతం:**
జిల్లాలోని మెజారిటీ పాఠశాలలు అరకొర వసతులతో సతమతం అవుతున్నాయి.కనీసం తరగతులకు సరిపడా గదులు కూడా లేని స్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో 'మన ఊరు - మన బడి' కార్యక్రమంలో కొన్ని అభివృద్ధి పనులు మంజూరయ్యాయి.వీటిలో కొన్ని పూర్తి కాగా మరికొన్ని పూర్తయ్యే దశలో ఉన్నాయి.ఇదే తరుణంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమం కింద వివిధ పాఠశాలల్లో తక్కువ వ్యయం అయ్యే ఫ్లోరింగ్, విద్యుత్ మరమ్మతులు,టాయిలెట్ల మరమ్మతులు తదితర పనులకు నిధులు మంజూరయ్యాయి.ఐతే ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయన్న విమర్శ ఉంది.ఈ పథకం కింద వివిధ పాఠశాలలకు కేటాయించిన మొత్తంలో 18 శాతం జిఎస్టి మినహాయించి మిగతా మొత్తంలో 25 శాతం నిధులు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్లు ఈ మొత్తానికే పని చేశారు. ఇంజనీరింగ్ అధికారులు ఎంబి వివరాలు నమోదు చేశాక నిధులు మంజూరు చేస్తారు.ఐతే గతంలో పని పూర్తయినా నిధులు రాక ఎదురైన అనుభవాల దృష్ట్యా కాంట్రాక్టర్లు విడుదలైన మొత్తానికి పనులు చేశారు.మిగతా పనులకు నిధులు రాక పనులు నత్తనడకన సాగుతున్నాయి.దీంతో పాఠశాలలు తెరిచేసరికి పనులు పూర్తవుతాయా? అన్న అనుమానం తలెత్తుతోంది.ఉపాధ్యాయుల కొరత తీర్చి, సౌకర్యాలు కల్పిస్తే తప్ప బడి బాట వంటి కార్యక్రమాలు విజయవంతం కావటం కష్టమని విద్యావంతులు పేర్కొంటున్నారు.

**ప్రభుత్వ పాఠశాలలను కాపాడండి:**
**-టీయుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తొడిశెట్టి రవికాంత్**



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల(ఏఏపిసి) ఏర్పాటును స్వాగతిస్తున్నాము.కానీ దీని ద్వారా కొనసాగుతున్న నిర్మాణ పనులు మందకొడిగా సాగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రతి ఏటా జూన్ 3 నుంచి ప్రారంభమయ్యే బడిబాటలో భాగంగా పాఠశాలలో చేరబోయే విద్యార్థులు సౌకర్యాల లేమి, ఉపాధ్యాయుల కొరత ఉన్న కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఆసక్తి కనబరచడం లేదు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉంది.కావున వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే పాఠశాల బలోపేతం కొరకు కార్యాచరణను చేపట్టాలి.

## రైతులకు విత్తన కొనుగోలు జాగ్రత్తలపై అవగాహన సదస్సు



**తొలి అక్షరం/దంతాలపల్లి,మే30:**దంతాలపల్లి మండలంలోని తూర్పు తండా నిదానపురం గ్రామంలలో గురువారం రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలపై,నకిలీ విత్తనాలపై,ఆయిల్ ఫాం పంట సాగులపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గాడిపల్లి సందీప్,మురహరి దీక్షిత్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పడకేసిన పారిశుద్ధ్యం

## -ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువు

## -రెండు నెలలైనా సైడ్ కాలువలోమట్టి తీయని వైనం





**తొలిఅక్షరం/నర్సింహులపేట,మే30:**మూడు నెలల క్రితం సర్పంచ్ పదవీ కాలం ముగియడంతో ఫిబ్రవరి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది.వారు చేస్తున్న విధులకు అదనంగా ప్రత్యేక అధికారుల బాధ్యత కేటాయించడంతో పర్యవేక్షణ కరువైపోయింది.దీంతో మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసింది.అంతే కాకుండా మురుగు కాలువలు నిండా నిండి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడునెలల క్రితం ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు తీసుకున్న నెల రోజులకే లోకసభ ఎన్నికల కోడ్ రావడంతో వారు ఆ ఎన్నికల్లో నిమగ్నమైపోయారు. పర్యవేక్షణ చేసేందుకు వీలు లేకుండా పోయింది.ఎన్నికలు ముగిసి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఇంకా కొన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారుల సందర్శన జరగడంలేదు.దానికి నిదర్శనం మండల కేంద్రంలోప్రధాన బస్టాండ్ సమీపంలో రహదారుల పక్కన మురుగు నిలువ నిలిచి దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారులు మాత్రంతాగునీరు,పారిశుధ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టి,ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సమీక్షలు నిర్వహిస్తున్న,అధికారుల్లో మాత్రం కదలిక కనిపించడంలేదు.ఇప్పటికైనా గ్రామాలలో ప్రత్యేక అధికారులుగా విధులు నిర్వహిస్తున్న ప్రతి అధికారి గ్రామాల సందర్శన చేసి పరిష్కరించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. అంతేకాకుండా మండలంలోని అన్ని గ్రామాలలో కూడా సైడ్ కాలువలు రోడ్లపై పెంట కుప్పలు, పశువులు, చెత్తాచెదారం పోయడం వలన రోడ్లపై నడవలేని పరిస్థితిలో పలు గ్రామాలలో ఈ సమస్యలు ఏర్పడింది. అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శులు పట్టింపులేదని వివిధ గ్రామాల ప్రజలు,తండవాసులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ప్రత్యేక అధికారులు స్పందించి గ్రామాలలో పారిశుద్ధ పనులు నిర్వహించాలని కోరుతున్నారు.

## రాష్ట్ర చిహ్నం మార్చడం కాంగ్రెస్ ప్రభుత్వ మూరత్వం

## -బిఆర్ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే30:**
తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతికైన కాకతీయ కళా తోరణం అలాగే తెలంగాణ హైదరబాద్ మహానగరానికి గుర్తింపునిచ్చిన చార్మినార్ గుర్తులను రాష్ట్రం చిహ్నం నుండి తొలగించడం రేవంత్ సర్కార్ కు తెలంగాణ పట్ల వ్యతిరేకత అలాగే ఆయనకు తెలంగాణ పట్ల ఉన్న అవగాహన రాహిత్యం.ఈ చర్యతో మరోసారి బయటపడింది.ఆయన పరిపాలన తుగ్లక్ ను గుర్తుచేస్తున్నయని ఈ చర్యను ప్రజాస్వామ్యవాధులంధారుఖండిచాలని పిలుపునిచ్చారు.ఆయన పాలన వల్ల రాష్ట్రం తిరోగమన దిశగా వెళ్తుందని బిఆర్ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి అన్నారు.

# పసలాది వీరస్వామి కి కన్నీటి వీడ్కోలు

## -గోకినపల్లి వెంకటేశ్వరరావు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే30:**ప్రగతిశీల మహిళా సంఘం పిఓ డబ్ల్యు ఖమ్మం డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన తండ్రి పసలాది వీరస్వామి 95 సంవత్సరాలు గురువారం పిండిప్రోలు గ్రామంలో మరణించారు.వీరస్వామి భౌతిక కాయంపై మాస్ లైన్ ఎర్రజెండా కప్పి విప్లవ జోహార్లు అర్పించారు సిపి ఐఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రాయల వెంకట్ నారాయణ,రాయల నాగేశ్వరరావు,చంద్ర బోస్ ఎందరితో ఉద్యమాలలో పాల్గొని పిండిప్రోలు గ్రామ అభివృద్ధికి సహకరించి అన్నారు.కూతురు అయిన గోకనపల్లి సరోజిని సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా ప్రగతిశీల మహిళా సంఘం ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా పార్టీకి పూర్తిస్థాయిలో పనిచేస్తూ నా వారి కుటుంబం అండగా ఉంటూ ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములైన వీరస్వామి మరణం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందకు తీరంలోటని గోకనపల్లి వెంకటేశ్వరరావు అన్నారు.వీరస్వామి కి విప్లవ జోహార్లు తెలియజేస్తూ సంతాపాన్ని కుటుంబానికి సానుభూతి తెలియజేశారు పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు,కమ్మ కోమటి నాగేశ్వరరావు,టి ఝాన్సీ,గోకినపల్లి లలిత, తిమ్మిడి హనుమంతరావు,పాలేరు డివిజన్ నాయకులు పులు గుజ్జు వెంకటస్వామి,యడ్లపల్లి నవీన్,ఆరెంపుల వెంకన్న,రాథోడ్ మచ్చు నాయక్, గోకినపల్లి సరోజన,వడ్లమూడి వెంకయ్య,మీగడ సత్యం,రాయిండ్ల చిరంజీవి,పరికపల్లి మధు,మీగడ సైదులు,పాలవాయి వెంకన్న,కత్తుల మల్లయ్య, గోకినపల్లి బోసు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనను జయప్రదం చేయండి

## -రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బివి స్వర్ణకుమారి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే30:** పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం లో శుక్రవారం జరిగే పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు.క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా తిరుమలాయపాలెం మండలంలోని ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు గ్రామాలలో పర్యటించనున్నారు.కావున కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు,యువజన నాయకులు,మహిళా కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క పర్యటనను విజయవంతం చేయగలరని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి కాంగ్రెస్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## తెలంగాణ రాజముద్రలో కాకతీయ కళా తోరణం, చార్మినార్ లను తొలగించొద్దు

## -జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నేత మహమ్మద్ హాఫిజ్ ఉర్ రెహమాన్



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,మే30:**తెలంగాణ ప్రభుత్వ రాజముద్ర నుంచి కాకతీయుల కళాతోరణం,చార్మినార్లను తీసివేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం సరికాదని ఆ రెండు చిహ్నాలను అందులో ఉంచాలని జడ్చర్ల బిఆర్ఎస్ నేత మహమ్మద్ హాఫిజ్ ఉర్ రెహమాన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన అమీలు చేయడం వదిలివేసి ఇలాంటి చారిత్రాత్మక రాజముద్ర తొలగించడిని తీవ్రంగా ఖండిస్తూన్నట్లు పేర్కొన్నారు. గొప్ప చరిత్ర ఉన్న చిహ్నం కళాతోరణం అని, ఒకప్పుడు వరంగల్ ప్రాంతాన్ని పాలించిన కాకతీయులు ఈ ప్రాంతం సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటును అందించించారనీ,ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన కాకతీయలకు గుర్తింపుగా కళాతోరణం నిలిచిందని,కాకతీయుల పాలన వైభవాన్ని చాటిచెప్పే చిహ్నం అన్నారు. అంతేకాక సుమారు 200 ఏండ్లు పాలించిన కాకతీయులు నిర్మించిన గొలుసుకట్టు చెరువులు, చారిత్రక కట్టడాలు,దేవాలయాల ఘన చరిత్ర,పాలన వైభవం అంతా కళాతోరణంలో పూసగుచ్చినట్టుగా ఉన్నదనిజడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నేత మహమ్మద్ హాఫిజ్ ఉర్ రెహమాన్ పేర్కొన్నారు.

## వినోద్ రెడ్డికి రవీంద్రభారతిలో ఘన సత్కారం

## -హర్షం వ్యక్తం చేసిన కళాకారులు



**తొలి అక్షరం/నెల్లికుదురు,మే30:**
మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వచన కవి బొమ్మిడి వినోద రెడ్డి కి రవీంద్రభారతిలో ఘన సత్కారం జరిగింది.గురువారం తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో తెలుగు భాషా చైతన్య సమితి గోల్కొండ సాహితీ కళా సమితి కుసుమ ధర్మన్న కళా పీఠం పాలడుగు నాగయ్య కళా పీఠం లక్ష్య సాధన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి 128వ జయంతి సందర్భంగా రాష్ట్రస్థాయి కవి సమ్మేళనంనిర్వహించారు.వచన కవి బొమ్మిడి వినోద రెడ్డి కవి సమ్మేళనంలో పాల్గొని సురవరం ప్రతాపరెడ్డి సమాజానికి తెలుగు భాష పై తెలుగు సంస్కృతి పై రాజకీయ సంస్కరణలపై ఆయన తెలంగాణకు చేసిన సేవలను నినదిస్తూ తన అమూల్యమైన మధుర కవితా గానాన్ని గంభీర కంఠంతో గానం చేయగా

"శిర్షిక సురవరం ఒక వరం"
సురవరం మన జాతికి గర్వించదగిన వరం
రాజకీయ సంస్కరణలకు ఒక గొప్ప బలం
అయన బహు బాషకవి పండిత విమర్శక మైత్రి శిబిరం
గోలకొండ పత్రిక మూలపురుషుడు అతడు
తెలంగాణ ప్రాంత సాంస్కృతిక పునర్జీవ మతడు
మూడు బారిన తెలంగాణకు అంకురమతాడు
నిజాం పాలకుల గుండెల్లో గుబులు
పుట్టించిన అగ్నిగుండమతడు
ఉద్యమకారులకు ఊపిరి గుండం
అయన సమసమాజకు నవ సమాజం పిటిక
అయన అణగారిన బ్రతుకులకు జీవిక
అయన జ్ఞాన సంపదను చేకూర్చే విచిక
అయన లక్షలాది ప్రజలకు జీవాన్ని ఇచ్చిన జీవకర్ర
అయన భవిష్యత్ చరిత్రకు సూచిక
అయన మనవతకు మందిరంలో దేవుడై,అనే కవిత తో తోటి కవులను కవయిత్రులను సభికులను ఆకట్టుకున్నాడు.ఈ కార్యక్రమాలకు విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఉస్మానియా పూర్వ తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి,సురవరం ప్రతాపరెడ్డి కుమారుడు డాక్టర్ కృష్ణ వర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఘన సత్కారంతోపాటు ప్రశంసలు అందించారు. రవీంద్రభారతిలో సన్మానం జరిగినందుకు గాను కవి వినోద్ రెడ్డి ని వివేకానంద సాంస్కృతిక సమితి కార్యదర్శి అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు,ఎంపీటీసీ ఆదూరి సుభాషిని కళాదర్ రాజు,శ్రీరామగిరి గ్రామ ప్రజలు,తోటి కాళాకారులు అభినందించారు.

## ఎడిటోరియల్

### జల గరళం

ప్రాణాధారమైన తాగునీరు విషతుల్యంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. రెండు నెలల క్రితం గుంటూరు నగరాన్ని వణికించిన కలుషిత తాగునీటి సమస్య ఇద్దరి ప్రాణాలను బలిగొంది. ఆ సంఘటన మరచిపోక ముందే తాజాగా విజయవాడలోనూ తాగునీరు కలుషితం కావడం, ఒకరిద్దరు మృత్యువాత పడినట్లు వస్తున్న వార్తలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. ఈ రెండు సంఘటనల్లోనూ అధికార యంత్రాంగం స్పందన అందుకు తగినట్లు లేకపోవడం విచారకరం! అటు గుంటూరులోనూ, ఇటు విజయవాడలోనూ స్థానిక ప్రజానీకం కలుషిత నీరు సరఫరా అవుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి ముందుగానే తీసుకువెళ్లారు. రెండు చోట్లా ప్రజలు అస్వస్థతకు గురికావడం, ఆస్పత్రుల్లో చేరడం, ప్రాణాలు పోవడం వంటి సంఘటనలు చోటుచేసుకుని, నిర్లక్ష్యపు తీరుపై మీడియాలో దుమ్మెత్తిపోసిన తరువాతే వారిలో కదలిక కనిపించింది. అప్పటికే జరిగిన నష్టాన్ని పూడ్చలేము కదా! ప్రజల నుండి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. జలం గరళంగా మారడంతో గుంటూరు నగరంలో 2018లో ఏకంగా 24 మంది మృతి చెందారు. వేలాది మంది అస్వస్థతకు గురయ్యారు. ఆ సంఘటన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో తాగునీటి వ్యవస్థ తీరుతెన్నులపై ప్రభుత్వం వివరాలు సేకరించింది. కానీ, చర్యలు మాత్రం శూన్యం! ప్రతి ఏడాదీ ఏదో ఒక స్థాయిలో రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతంలో ఈ తరహా సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. అయినా, అధికార యంత్రాంగం పాఠాలు నేర్వకపోవడం దారుణం!

తాజాగా కలుషిత నీటిబారిన పడిన విజయవాడ నగరంలోని 64 డివిజన్లలో సుమారు 1.40 లక్షల మంచినీటి కనెక్షన్లు ఉన్నాయి. తాగునీటిని సరఫరా చేసే పైపులైన్లన్నీ పాతకాలం నాటివి. వీటిలో కూడా డ్రైనేజి పైపులకు ఆనుకుని పోయే పైపులే ఎక్కువ! పైపులకు పెద్ద ఎత్తున లీకేజి సమస్యలు ఉన్నట్లు గతంలోనే గుర్తించారు. 2018 గుంటూరు విషాదం తరువాత అధికార యంత్రాంగం సేకరించిన వివరాల్లో ఈ పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నట్లు తేలింది. దాదాపుగా అన్ని నగరాలు, పట్టణాల్లోనూ మంచినీటి పైపులు పాతవని, మురుగునీటి పైపులు, కాలువల పక్కనుండి మంచినీటి పైపులు పోతున్నాయని, లీకేజీలు జరిగినప్పుడు మురుగునీరు మంచినీటితో కలుస్తోందని అధికారులు నిర్ధారించారు. నిర్ధారణైతే జరిగిందిగానీ, నివారణకు తీసుకున్న చర్యలు శూన్యం కావవడమే బాధాకరం! అప్పట్లోనే దాదాపుగా అన్ని పురపాలక, నగరపాలక సంస్థల నుండి తాగునీటి వ్యవస్థ మెరుగుదలకు వచ్చిన ప్రతిపాదనలు బుట్టదాఖలయ్యాయి. అంతకు మందు కూడా అనేక సార్లు ఈ తరహా ప్రతిపాదనలు పంపినట్లు కింది స్థాయి సిబ్బంది చెబుతున్నారు. ప్రభుత్వాలకు ప్రజల నుండి పన్నులు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ మౌలిక వసతుల కల్పనపై లేకపోవడమే ఈ పరిస్థితికి కారణం. ప్రపంచబ్యాంకు వంటి విత్త సంస్థలు సైతం వీటిపై దృష్టి పెట్టకుండా, కార్పొరేట్లకు మేలు జరిగేలా చూస్తున్నాయి.


మరోవైపు ఏజెన్సీ ప్రాంతంలో వాంతులు, విరేచనాలు, జ్వరాలతో ఆస్పత్రుల పాలవుతున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మన్యం జిల్లాలో ఈ తరహా లక్షణాలతో వస్తున్న రోగులకు బెడ్‌లు చాలక, నేల మీదనే ఉంచి వైద్యం అందిస్తుండటం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. ఏజెన్సీ ప్రాంతంలో ఈ తరహా వ్యాధులు ప్రబలడానికి అనేక అంశాలతో పాటు నీటి కాలుష్యం కూడా కారణం. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే, రాబోయే రోజుల్లో ఎలా ఉంటుందన్న ఆందోళన స్థానిక గిరిజనుల్లో వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయ నాయకత్వం లేదు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చి, కొత్త ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పడటానికి మరి కొంత సమయం పట్టవచ్చు. అప్పటి వరకు అధికార యంత్రాంగానిదే కీలక బాధ్యత! ఈ విషయాన్ని అత్యున్నత స్థాయి నుండి దిగువ స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ అధికారులు గుర్తించాలి. ముంచుకొచ్చే సమస్యలపై ఎప్పటికప్పుడే కదలి ప్రజలకు భరోసా ఇవ్వాలి. అదే సమయంలో పట్టణ ప్రాంతాలతో పాటు, మారు మూల గ్రామాల్లోనూ, ఏజెన్సీ ప్రాంతాల్లోనూ కొన్ని సీజనల్ సమస్యలు, వ్యాధులు తలెత్తుతున్నాయి. వాటిపై శ్రద్ధ పెట్టాల్సిన బాధ్యత అధికార యంత్రంగానిదే. ఏది ఏమైనా ప్రజలందరికీ రక్షిత నీటిని అందించడం ప్రభుత్వాల బాధ్యత. దాన్ని నెరవేర్చాలి.

## నిప్పుతో చెలగాటమాడుతున్న పశ్చిమ దేశాలు!



దక్షిణ చైనా సముద్రం, తైవాన్ ప్రాంతంలో ఉద్రిక్తతలు%ా% తామిచ్చిన ఆయుధాలతో రష్యాపై దాడులకు దిగాలని పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌ను ఉసిగొల్పుతున్న తీరు%ా% అంతర్జాతీయ కోర్టు, ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలు ఎన్ని ఖండనలు చేసినా గాజా ప్రాంతంలో కొనసాగుతున్న ఇజ్రాయిల్ ఊచకోత. ఇలా వర్తమాన ప్రపంచ పరిణామాల అన్నింటి వెనుక సామ్రాజ్యవాద దేశాలు, వాటి ఆశ్రిత రాజ్యాలు ప్రత్యేకించి అమెరికా హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. తైవాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్న లాక్‌హీడ్ మార్టిన్, రేతియాన్, జనరల్ డైనమిక్స్ వంటి పన్నెండు అమెరికా కంపెనీలు, వాటిలో పని చేస్తున్న పది మంది సీనియర్ అధికారుల మీద బుధవారం నాడు చైనా ఆంక్షలు విధించింది. అంతకు ముందు రష్యాతో లావాదేవీలు జరుపుతున్న పన్నెండుకు పైగా చైనా కంపెనీలపై అమెరికా విధించిన ఆంక్షలకు ఇది చెంపదెబ్బ అని కూడా చెబుతున్నారు. తైవాన్ తమ అంతర్భాగమని, దానికి నిరంతరం ఆయుధాలు అందచేయటాన్ని తాము సహించేది లేదని పదే పదే చేస్తున్న ప్రకటనలను తమ ప్రభుత్వ దన్ను చూసుకొని అమెరికా ఆయుధ కంపెనీలు ఖాతరు చేయటం లేదు. ఒక వైపు ఒకే చైనా అంటూ కబుర్లు చెబుతూనే బలవంతంగా కూడదంటూ మరోవైపు తైవాన్‌లో అధికారంలో ఉన్న విలీన వ్యతిరేక శక్తులకు పశ్చిమదేశాలు మద్దతు ఇవ్వటమేగాక ఆధునిక ఆయుధాలను అందిస్తూ తిరుగుబాటును రెచ్చగొడుతున్నాయి.ప్రపంచ దేశాల ఆగ్రహం, స్వదేశంలో విద్యార్థుల వ్యతిరేకతను గమనించిన బైడెన్ సర్కార్ ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ప్రకటించినప్పటికీ అవసరమైన ఆయుధాలను తరలిస్తున్నది. మరోవైపు గాజాలో జరుపుతున్న మారణకాండను సమర్థిస్తున్నది. ప్రపంచ కోర్టు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, తదితరుల అరెస్టును కోరగానే అమెరికా పార్లమెంటు సభ్యులు దాన్ని అనుమతిస్తే తదుపరి అరెస్టులు తమ నేతలవే ఉంటాయంటూ కోర్టు న్యాయమూర్తులను ప్రభావితం చేసేందుకు బెదిరించేందుకు పూనుకున్నారు. నిజానికి నెతన్యాహుతో పాటు అతనికి మద్దతు ఇస్తున్న దేశాల నేతల మీద విచారణ జరిపి వేలాది మంది ప్రాణాలు తీసినందుకు, గాజాను సర్వనాశనం చేసినందుకు శిక్షలు విధించాల్సిందే. గతేడాది అక్టోబరు ఏడు నుంచి జరుపుతున్న దాడులకు తోడ్పడేందుకు సముద్ర మార్గంలో పంపితే ఆలశ్యం కావచ్చు గనుక భారీ రవాణా విమానాల ద్వారా ఇజ్రాయిల్‌కు ఆయుధాలను తరలించటం గురించి పెంటగన్ ఆలోచించిన సంగతి తెలిసిందే. నిజానికి గాజాలో జనాన్ని పూర్తిగా చంపివేసేందుకు, ఆ ప్రాంతాన్ని నివాసరహితంగా మార్చేందుకు ఇజ్రాయిల్ దగ్గర ఆయుధాలు గుట్టలు పడి ఉన్నాయి. కొత్తగా ఇస్తామని అమెరికా చెప్పటం ఆ మారణకాండను వ్యతిరేకించే దేశాలను బెదిరించేందుకు తప్ప మరొకటి కాదు. 1960 దశకం నుంచి ఇప్పటి వరకు అమెరికా ఇచ్చిన ఆయుధాల విలువే 123 బిలియన్ డాలర్లని, ఇజ్రాయిల్ ఆయుధ దిగుమతుల్లో అమెరికా నుంచి 69 శాతం ఉన్నట్లు తేలింది. వాటన్నింటినీ గాజాలో హమాస్ సాయుధులను ఏరివేసే పేరుతో సామాన్య జనం మీద ప్రయోగిస్తున్నారు. 2023లో వివిధ దేశాలకు అమెరికా విక్రయించిన ఆయుధాల విలువ రికార్డు స్థాయిలో 238 బిలియన్ డాలర్లకు చేరింది. రెండవ స్థానంలో పదకొండు శాతం చొప్పున రష్యా, ఫ్రాన్సు రెండవ స్థానంలో ఉన్నాయి. ఉక్రెయిన్‌ను తొత్తు దేశంగా మార్చుకొని తమ గుమ్మం ముందు ఆయుధ కుంపటి పెట్టాలన్న నాటో కూటమి ఎత్తుగడలను గ్రహించిన రష్యా సైనిక చర్య జరుపుతున్నది. రెండు సంవత్సరాలు గడిచినా ఫలితం లేకపోవటంతో తాము అందచేసిన దీర్ఘ శ్రేణి క్షిపణులతో రష్యాపై దాడులకు దిగాలని తాజాగా ఫ్రాన్స్ నేత మక్రాన్, నాటో ప్రధాన కార్యదర్శి స్టోల్టెన్‌బర్గ్ బహిరంగంగా ప్రకటించి అక్కడి సంక్షోభాన్ని మరో మలుపు తిప్పేందుకు పూనుకున్నారు. ఎప్పటి నుంచో తమను అనుమతించాలని జెలెన్‌స్కీ కోరుతున్నాడు. తామిచ్చిన ఆయుధాలను ఎలా ప్రయోగించాలో అమెరికా, ఇతర దేశాల మిలిటరీ నిపుణులు ఉక్రెయిన్‌కు శిక్షణ ఇస్తున్నది బహిరంగ రహస్యమే. ఇది నిప్పుతో చెలగాటమని వ్లదిమిర్ పుతిన్ స్పందించాడు. పశ్చిమ దేశాలు ఇచ్చిన ఆయుధాలను ఉక్రెయిన్ మిలిటరీ ప్రయోగించినప్పటికీ నాటో దేశాలు తమ మీద జరిపిన ప్రత్యక్షదాడిగా పరిగణించి ప్రతి చర్యలు తీసుకుంటామని గతంలోనే ప్రకటించాడు. అదే జరిగితే ప్రపంచంలో అనూహ్య పరిణామాలు, పర్యవసానాలకు తెరలేస్తుంది.

## అగ్నిప్రమాదాలు మానవ తప్పిదాలు!




ఢిల్లిలో ఒక ప్రైవేటు ఆస్పత్రిలో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించి ఏడుగురు నవజాత శిశువులు మరణించారు.మరో 12 మందిని అగ్ని మాపక దళం వారు రక్షించారు. వేసవి కారణంగా ఏసీ లు, ఇతర కరంట్ సంబంధిత సౌకర్యాల వల్ల విద్యుత్ వాడకం ఎక్కువై షార్టు సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని చెబుతు న్నారు.%ఒక్క ఢిల్లిలోనే కాక, దేశంలోని ప్రధాన నగరా లన్నింటిలోనూ ఇదే పరిస్థితి. దేశ వ్యాప్తంగా 37 నగరా ల్లో ఉష్ణోగ్రత 45 డిగ్రీలకు మించి ఉందనీ,కొన్ని చోట్ల 50 డిగ్రీలకు చేరుకుందని అధికారులు చెబుతున్నారు. గృహాల్లో కరంట్ వాడకం పెరగడాన్ని అదేదో తప్ప యినట్టు పరి గణిస్తూ ఉం టారు. ఉక్కపోత కారణంగా ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు వేసుకోనిదే జీవించడం కష్ట మని ప్రజలు వాపో తున్నారు. అయితే, ఆస్పత్రులు,పెద్ద పారిశ్రామిక సంస్థ ల్లో జనరేటర్లు ఉన్నా, లోడ్ షెడ్డింగ్ తప్పడం లేదం టు న్నారు. దాదాపుగా ఇదే రోజున గుజ రాత్ రాజ్‌కోట్ జిల్లాలో గేమింగ్ జోన్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో తొమ్మిది మంది పిల్లలతో సహా 27 మంది మరణించారు.షార్టు సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని నిర్వాహకులు చెబుతున్నారు. ఇది పూర్తిగా మానవ తప్పిదమేననీ, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుని ఉండి ఉంటే ఈ ప్రమాదం సంభవించి ఉండే ది కాదని స్థానికులు పేర్కొంటున్నారు. రాజ్‌కోట్ ప్రమాదం లో అధికారుల తీరుపై రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించే భవన ప్రారంభానికి హాజరై నట్టు ఆధారాలు ఉన్నా యనీ, ఫైర్‌సేఫ్టీ నిబంధనలు లేకుండా గేమింగ్ కార్యక్ర మానికి అనుమతి ఎలా ఇచ్చా రని అధికారులను హైకోర్టు తీ వ్రంగా మందలించింది. ఈ రెండు ప్రమా దాల్లో మా నవ తప్పిదం స్పష్టంగా క నిపిస్తోంది.

చాలావరకు మానవ తప్పి దాల వల్లనే అగ్ని ప్రమాదాలు సంభ విస్తుంటాయన్నది జగద్విదితం.ఆస్పత్రుల్లో ప్రమా ణాలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రతి ఆస్పత్రిలో అగ్ని మాపక యంత్రాలు ఉండాలి. ఆస్పత్రులే కాదు, పెద్ద ఫ్యాక్టరీలు, కర్మా గారాల్లో అగ్నిమాపక యూనిట్లు ఉండాలి, వాటికి లైసెన్స్‌లు జారీ చేసేటప్పుడు ఇవన్నీ తనిఖీ చేసి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి. కోల్‌కతాలో ఆ మధ్య ఇదే మాది రిగా షార్టు సర్క్యూట్ వల్ల ఘోరమైన ప్రమాదం సంభ వించింది. అగ్ని ప్రమాదాల్లో అధిక భాగం మాన వ తప్పిదాలేనని స్పష్టంగా తేలుతోంది. ముని సిపల్ ,కార్పొరేషన్ కార్యాల యాల్లో అవినీతి కారణంగానే నిర్వాహకులు సులభంగా నో అబ్జెక్షన్ సర్టిఫి కెట్లను సంపాదించగలు గుతున్నా రన్నది. బహిరంగ రహస్యం. అన్ని చోట్లా ఇదే కారణం గా ఫైర్ సేఫ్టీ చర్యలను గాలికి వదిలేసి విశృం ఖలంగా అనుమతులు ఇస్తున్నారన్నది బహిరంగ రహస్యం.

కరోనా సమయంలో విజయవాడలోని ఒక ఆస్పత్రిలో అగ్నిప్రమాదం సంభవించి రోగులు పలు వురు మర ణించారు.ఫ్యాక్టరీల్లో, పరిశ్రమల్లో సంభ వించే ప్రమా దాలు వేరు.ఆస్పత్రుల్లో జరిగే ప్రమా దాలు వేరు. ఆస్ప త్రుల్లో సిబ్బంది ఎక్కువ మంది ఉంటారు. పర్యవేక్షణ ఎక్కువ ఉంటుంది. అయినా ప్రమాదాలు సంభవి స్తున్నా యంటే మానవ నిర్లక్ష్యమే కారణమని స్పష్టం అవుతోంది. ఆస్పత్రుల్లో వైద్యు లనూ, ఇతర సిబ్బందిని సస్పెండ్ చేసినంత మాత్రాన పోయిన పిల్లల ప్రాణాలు తిరిగి వస్తాయా? ఈ సస్పె న్షన్లన్నీ తాత్కా లికమే. పిల్లల భద్రత విషయంలో తల్లితండ్రులకే కాదు, సమాజంలో అందరికీ బాధ్యత ఉంది.

# రేపటి నుంచి బాసర ట్రిపుల్ ఐటీ ప్రవేశాలు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే30:** నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు జూన్ 1 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది.జూన్ 22దాకా దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంది.దివ్యాంగులు, ఎన్ సీసీ, క్రీడల విభాగంలో దరఖాస్తు చేసుకునేవారు 29 వరకు దరఖాస్తు చేసుకోవచ్చును. దరఖాస్తు చేసుకునే సమయంలో ఓసి,బీసీ అభ్యర్థులు రూ.500,ఎస్సీ, ఎస్టీలు రూ.450 ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. పదోతరగతి మార్కులే ప్రాతిపదికగా ప్రవేశాలు కల్పిస్తారు.ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కంటే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బోనస్ మార్కులు ఇస్తారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వారు పదో తరగతిలో పొందిన మార్కులకు 0.40 స్కోర్ అదనంగా చేర్చి జాబితా రూపొందిస్తారు.ఒక వేళ విద్యార్థుల స్కోర్లు సమానంగా ఉంటే ప్రాధాన్యతా క్రమంలో గణితం,సైన్స్,ఆంగ్లం,సాంఘిక శాస్త్రం, ప్రథమ భాషల్లో పొందిన గ్రేడ్ లను ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు.సంస్థలో మొత్తం 1650 సీట్లకు గాను అడ్మిషన్ ప్రక్రియ కొనసాగనుంది.జులై మొదటి వారంలో ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రకటిస్తారు.

## ఇదిగో..కొత్త చిహ్నం! తెలంగాణ రాజసం ఉట్టిపడేలా రూపకల్పన




హైదరాబాద్ : కాంగ్రెస్ నేతృత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రతి విషయంలోనూ కొత్తదనం ఉండేలా విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ చిహ్నం, గేయం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఇటీవల జరిగిన మంత్రిమండలి సమావేశంలోనూ ఈ అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన చిహ్నం అంటూ గత రెండు రోజులుగా అనధికారికంగా సోషల్ మీడియాలో ఓ లోగో వైరల్ అవుతోంది. ఈ లోగోలో సింహాల రాజముద్ర పైన ఉండగా, కింద అమరవీరుల స్థూపం దానికి రెండు వైపుల వ్యవసాయాన్ని ప్రతిబింబించేలా వరి కంకులు అమర్చారు. ఈ నూతన లోగోను ఓసారి మీరూ చూసేయండి. తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని వైభవంగా జరిపేందుకు ఇప్పటికే సర్కార్ రంగం సిద్ధం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే జూన్ 2న జరిగే వేడుకల్లో స్పెషల్ అట్రాక్షన్‌గా తెలంగాణ రాష్ట్ర నూతన చిహ్నం అంటూ అనధికారికంగా సోషల్ మీడియాలో ఓ లోగో వైరల్ అవుతోంది. ఈ లోగోలో సింహాల రాజముద్ర పైన ఉండగా, కింద అమరవీరుల స్థూపం దానికి రెండు వైపుల వ్యవసాయాన్ని ప్రతిబింబించేలా వరి కంకులు అమర్చారు. ఈ నూతన లోగోను ఓసారి మీరూ చూసేయండి.తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని వైభవంగా జరిపేందుకు ఇప్పటికే సర్కార్ రంగం సిద్ధం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వేడుకల్లో స్పెషల్ అట్రాక్షన్‌గా రాష్ట్ర గీతం, రాష్ట్ర చిహ్నం నిలవనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణను స్వల్ప మార్పులతో మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి స్వరపరుస్తున్న విషయం తెలిసిందే. ఇక అధికారిక చిహ్నంలోనూ పలుమార్పులు చేయనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇందులో రాచరికపు గుర్తులు తొలగించాలని నిర్ణయించినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర అధికారిక చిహ్నం తుది రూపుపై తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రోజున సమీక్ష నిర్వహించి చిహ్నంలో మార్పులు చేర్పులపై చిత్రకారుడు రుద్ర రాజేశంతో చర్చించారు.

ప్రస్తుతం అమల్లో ఉన్న చిహ్నంలో రాచరికపు గుర్తులున్నాయని, వాటిని తొలగించాలని ఇప్పటికే రాష్ట్ర కేబినెట్ నిర్ణయించిన విషయం తెలిసిందే. ప్రజలు, ప్రజా జీవితం, ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం తదితర అంశాలు ప్రతిబింబించేలా కొత్త చిహ్నాన్ని రూపొందిస్తున్నారు. ఈ చిహ్నాన్ని కూడా జూన్ 2వ తేదీన ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే పలు గుర్తులను తొలగించి కొత్త లోగో తయారు చేసినట్లు సమాచారం. కళాకారుడు రుద్రరాజేశం ఇప్పటికే పలు డిజైన్లు రూపొందించి సీఎం రేవంత్ రెడ్డికి చూపించగా ఓ డిజైన్‌ను ఫైనల్ చేసినట్లు వార్తలొస్తున్నాయి. అయితే రాష్ట్ర చిహ్నానికి సంబంధించి ఇప్పుడు ఒక లోగో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదే అధికారిక రాజముద్ర అంటూ నెట్టింట అనధికార ప్రచారం జరుగుతోంది.రాజసం ఉట్టిపడేలా రూపొందించిన ఈ కొత్త చిహ్నంలో నాలుగు సింహాల రాజముద్ర పైన ఉండగా కింద అమరవీరుల స్థూపాన్ని అమర్చారు. ఇక తెలంగాణ వ్యవసాయ రాష్ట్రం కాబట్టి ఆ రంగం ప్రతిబింబించేలా వరి కంకుల గుర్తులను అమరుల స్థూపానికి ఇరువైపులా ఉంచారు. ఇక ఈ లోగో జాతీయ జెండా రంగులో కనిపించేలా రూపొందించగా, తెలంగాణ ప్రభుత్వం అని తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూలో రాసి ఉన్నాయి. నేడు సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్ష సమావేశంలో చర్చించి ప్రభుత్ర లోగోకు ఆమోద ముద్ర వేయనున్నారు.

## జవాన్లను కార్మికులుగా మార్చిన మోడీ:రాహుల్ గాంధీ



అగ్నివీర్ పథకం ద్వారా సైనికులను కార్మికులుగా ప్రధాని నరేంద్ర మోడీ మార్చారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పూరీ జగన్నాథ స్వామివారే మోడీ భక్తుడంటూ ఒడిశభూకు చెందిన బిజెపి నాయకుడు ఒకరు ఇటీల వ్యాఖ్యానించి ఒఇశా ప్రజలను అవమానించారని ఆయన తెలిపారు. భద్రక్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని సిమూలియాలో గురువారం ఏడవ, చివరి దశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగింపు రోజున ఒక ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగిస్తూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఇండియా కూటమి కాపాడుతుందని ప్రకటించారు. ఇండియా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆహారధాన్యాలపై కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తుందని, రైతుల రుణాలను మాఫీ చేస్తుందని, అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తుందని ప్రకటించారు. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తాము. ప్రధాని నరేంద్ర మోడీ జవాన్లను కార్మికులుగా మార్చారు. మేము జవాన్లను మళ్లీ సైనికులుగా మారుస్తాము.జవాన్లందరికీ పెన్షన్ లభిస్తుంది. క్యాంటీన్ సౌకర్యంతోపాటు విధి నిర్వహణలో మరణిస్తే అమర జవాన్లుగా గౌరవం కూడా లభిస్తుంది అని రాహుల్ ప్రకటించారు. ఒడిశాలోని అధికార బిజూ జనతా దళ్ కేంద్రంలోని బిజెపితో కుమ్మక్కు రాజకీయాలు సాగిస్తోందని ఆయన ఆరోపించారు. తాను బిజెపితో పోరాడుతున్నానని, అందుకే తనపై 24 పరువునష్టం కేసులు నమోదు చేశారని ఆయన తెలిపారు. ఇడి తనను 50 గంటలపాటు ప్రశ్నించిందని, తన లోక్‌సభ సభ్యత్వాన్ని బిజెపి లాక్కుందని, తన అధికారిక నివాసాన్ని కూడా స్వాధీనం చేసుకుందని రాహుల్ ఆరోపించారు. ఒకవేళ ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బిజెపితో పోరాడుతుంటే ఆయనపై ఒక్క కేసు కూడా ఎందుకు లేదని రాహుల్ ప్రశ్నించారు. బిజెపి, బిజెడి కోటీశ్వరుల కోసమే పనిచేస్తున్నాయి తప్ప పేద ప్రజల కోసం కాదని ఆయన తెలిపారు. ఇక్కడ పట్నాక్ సన్నిహిత అనుచరుడు వికె పాండ్యన్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారే తప్ప ముఖ్యమంత్రి కాదని ఆయన ఆరోపించారు. ఒడిశా సంపదను బిజెడి, బిజెపి లూటీ చేస్తున్నాయని రాహుల్ ఆరోపించారు.తెలంగాణలో బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు అయ్యాయి. ఆ రెండు పార్టీలపై కాంగ్రెస్ పోరాడి వాటి వెన్ను విరిచింది. ఇప్పుడు ఆ రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తోంది. పేద ప్రజల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలను సమకూరుస్తున్నాము. రాష్ట్రంలో మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఒడిశాలో కూడా ఆ పథకాలను అమలు చేస్తాము. బిజెడి-బిజెపి భాగస్వామ్యాన్ని అంతం చేస్తాము అని రాహుల్ ప్రకటించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కోటీశ్వరులకు చెందిన రూ. 16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని, కాని కాంగ్రెస్ రైతుల రుణాలను మాఫీ చేస్తుందని ఆయన ప్రకటించారు.

## ఇటికబట్టిలకు అక్రమంగా రేగడి తరలిస్తున్న వారితో ఆందోళన

### -తోలొద్దని ఆందోళన ఉధృతం చేస్తున్న గోపల గిరి ప్రజలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ):** ఇటికబట్టిలకు అక్రమంగా రేగడి తరలిస్తున్న వారితో ఆందోళనలతో తోలుద్దని ఆందోళన ఉధృతం చేస్తున్న గోపల గిరి ప్రజలు.నాయకులతో బేరాలు మాట్లాడుకుని ప్రశ్నించిన వారితో కూడా బేరాలు మాట్లాడుకునే ప్రయత్నం చేస్తున్న ఇటు కాబట్టి నిర్వాహకులు.ఇటుక బట్టి నిర్వాహకుల నుండి నాయకులకు అధికారులకు ముట్ట చెప్పేవి ముట్ట చెప్పాము మీరు ఊరుకోండి మీ గ్రామానికి ఇటుక కావాలంటే ఫ్రీగా రెండు మూడు ట్రిప్పులు పంపిస్తామని బేరాలు మాట్లాడుతున్నారని గోపాలగిరి ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ఘనంగా సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### -మండల కార్యదర్శి జల్లే జయరాజ్



**తొలి అక్షరం/ఇనుగుర్తి,మే30:** ఐక్యత పోరాటం అనే నినాదంతో ఏర్పడిన సిఐటియు 5 దశాబ్దాలుగా కార్మికుల హక్కుల పరిరక్షణ ,వేతనాల కోసం జరిగిన పోరాటాల్లో సిఐటియు ముందంజలో ఉంటుందని సిఐటియు మండల కార్యదర్శి జయరాజు అన్నారు.ఇనుగుర్తి మండల కేంద్రంలో సిఐటియు 54 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాను ఆయన ఆవిష్కరించారు.అనంతరం సిఐటియు మండల అధ్యక్షులు బోల్ల రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ.. 1970 మే 30న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తాలో సిఐటియు ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు జరిగిన 22 దేశవ్యాప్త సమ్మెళనం జయప్రదం చేయటంలో కార్మిక వర్గాన్ని ఐక్యపరిచి ఐక్య పోరాటాలను నిర్వహించడంలో సిఐటియు పని చేసిందని వివరించారు.పాలకవర్గాలు కార్మిక హక్కులను కాలరాసే క్రమంలో హక్కుల పరిరక్షణ కోసం వేతనాలు,ప్రయోజనాలు పని పరిస్థితుల మెరుగుదల కోసం నికరంగా పోరాడిన సంఘం సిఐటియు అన్నారు.రైతాంగ,వ్యవసాయ కూలీలతో ఐక్యతను సాధించటంతో పాటు సమస్యలను పరిష్కరించాలని ప్రతి సంవత్సరం రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలతో కలిసి ఐక్యత దినోత్సవం నిర్వహిస్తున్నామని వివరించారు.హక్కులు వేతనాలు వరకు మాత్రమే పరిమితం కాకుండా అన్ని రకాల దోపిడీని అంతమొందించడం సిఐటియు లక్ష్మని ఆయన తెలిపారు.కార్మికులను కట్టు బానిసలుగా మార్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని అసంఘటిత రంగా కార్మికులకు వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేయాలని, కనీస వేతనాలు నెలకు రూ.26వేలు అమలు చేయాలని, స్కీం వర్కర్లని కార్మికులుగా గుర్తించాలని పాలకులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుజ్జునూరి యాకమ్మ,గుజ్జునూరి దేవేంద్ర,తమ్మడపల్లి సుగుణ,పప్పుల ఉమ,ఇసంపెల్లి సోమక్క,లింగాడపు దర్గయ్య,గుజ్జునూరి యాకయ్య,మంగళపల్లి వీరయ్య,గుజ్జునూరు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు చందమామ కనిపించడానికి అదే కారణం..



రాత్రిపూట ఆకాశంలో చల్లని వెన్నలను వెదజల్లే చంద్రుడిని మనం పుట్టినప్పటి నుంచి చూస్తూనే ఉన్నాం. కానీ కొన్నిసార్లు చంద్రుడు రాత్రి వేళలోనే కాదు పగలు కూడా కనిపిస్తుంటుంది. ఇలా పగటిపూట కూడా చంద్రుడు ఎందుకు ప్రకాశ వంతంగా కనిపిస్తాడనే డౌట్ మనలో చాలా మందికి వచ్చే ఉంటుంది. అలాగే రాత్రి కనిపించినంత ప్రకాశ వంతంగా పగలు ఎందుకు కనిపించదు అనే సందేహం కూడా ప్రతి ఒక్కరికీ..రాత్రిపూట ఆకాశంలో చల్లని వెన్నలను వెదజల్లే చంద్రుడిని మనం పుట్టినప్పటి నుంచి చూస్తూనే ఉన్నాం. కానీ కొన్నిసార్లు చంద్రుడు రాత్రి వేళలోనే కాదు పగలు కూడా కనిపిస్తుంటుంది. ఇలా పగటిపూట కూడా చంద్రుడు ఎందుకు ప్రకాశ వంతంగా కనిపిస్తాడనే డౌట్ మనలో చాలా మందికి వచ్చే ఉంటుంది. అలాగే రాత్రి కనిపించినంత ప్రకాశ వంతంగా పగలు ఎందుకు కనిపించదు అనే సందేహం కూడా ప్రతి ఒక్కరికీ వచ్చే ఉంటుంది? నిజానికి దీని వెనుక పెద్ద విచిత్రం ఏమీ లేదు.సూర్యుని నుంచి ప్రతిబింబించే కాంతి కారణంగా రాత్రిళ్లు చంద్రుడు ప్రకాశ వంతంగా కనిపిస్తాడనే సంగతి మనందరికీ తెలుసు. అంతేకాకుండ చంద్రుడు భూమికి దగ్గరగా ఉండటం వల్ల రాత్రి ఆకాశంలో ప్రకాశవంతంగా కనిపిస్తుంది. సూర్యుని తర్వాత అంతరిక్షంలో అత్యంత ప్రకాశవంతంగా కనిపించే మరో గ్రహం చంద్రుడు మాత్రమే. చంద్రుడు పగటిపూట కనిపించడానికి కారణం.. భూమి వాతావరణం, చంద్రుని కక్ష్య చక్రం ఇందుకు ప్రధాన కారణం. నిజానికి భూమిపై వాతావరణం లేకపోతే చంద్రుడు భూమిపై అన్ని సమయాలలో కనిపిస్తాడు. అమావాస్య సమయంలో చంద్రుని చీకటి వైపు భూమి వైపు ఉంటుంది. అందువల్ల భూమిపై ఉన్న వారికి ఆకాశంలో చంద్రుడు కనిపించడు.భూమిపై వాతావరణంలోని వాయువు కణాలు, ముఖ్యంగా నైట్రోజన్, ఆక్సిజన్.. భూమిపై నీలం, వైలెట్ కాంతి వంటి తక్కువ తరంగదైర్ఘ్య కాంతిని వెదజల్లుతాయి. ఈ వెదజల్లే కాంతిని గ్రహించి వేర్వేరు దిశల్లో వెదజల్లడం వల్ల ఆకాశం నీలం రంగులోకి మారుతుంది. విల్లానోవా యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో ఖగోళ శాస్త్రం, ఖగోళ భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ ఎడ్వర్డ్ గినాన్ లైవ్ దీని గురించి మాట్లాడుతూ.. పగటిపూట చంద్రుడు కనిపించాలంటే, సూర్యుడి కాంతిని చంద్రడు అధిగమించాలి. అమావాస్య భూమిపై ఉన్న ప్రజలకు చంద్రుడు కనిపించడు. ఎందుకంటే ఆకాశంలో దాని స్థానంలో సూర్యుని కాంతి చంద్రుడిని అధిగమిస్తుంది. కానీ చంద్రుడు భూమికి దగ్గరగా ఉండటం (సగటున 238,900 మైళ్ళు లేదా 384,400 కిలోమీటర్లు) వల్ల సూర్యుడి నుంచి ప్రతిబింబించే కాంతి ద్వారా చంద్రుడు ప్రకాశవంతంగా కనిపిస్తుంది.భూమిపై నుంచి కనిపించే నక్షత్రాలు సూర్యుడి నుండి వచ్చే కాంతి కంటే మిలియన్ బిలియన్ రెట్లు తక్కువ ప్రకాశవంతంగా ఉంటాయి. చంద్రుడి కంటే మిలియన్ రెట్లు మందంగా ఉంటాయి. సూర్యుని నుంచి వెలువడే కాంతి ఆకాశంలో ప్రకాశవంతంగా ఉంటుంది. అందుకే అది పగటిపూట నక్షత్రాల కాంతిని కప్పివేస్తుంది. కానీ చంద్రుడు ప్రతిబింబించే కాంతిని సూర్య కిరణాలు ఎల్లప్పుడూ అణచివేయలేవు. చంద్రుడు నక్షత్రాల కంటే భూమికి దగ్గరగా ఉన్నందున, దాని ఉపరితల ప్రకాశం ఆకాశ ఉపరితల ప్రకాశం కంటే ఎక్కువగా ఉంటుంది. అందువల్లనే పగటిపూట కూడా చంద్రుడిని సులభంగా మనం చూడగలుగుతున్నాం. అలాగే పగటిపూట చంద్రుని దృశ్యమానత ఇతర విషయాల ద్వారా కూడా ప్రభావితమవుతుంది.ఏడాది పొడవునా నెలలో సగటున 25 రోజులు చంద్రుడు పగటి వెలుగులో కనిపిస్తాడు. మిగిలిన ఐదు రోజులు అమావాస్య, పూర్ణిమలు ఉంటాయి. అమావాస్య దగ్గర, అది సూర్యుడికి చాలా దగ్గరగా ఉంటుంది. కాబట్టి అది కనిపించదు. పౌర్ణమికి దగ్గరగా ఉన్నప్పుడు, అది రాత్రిపూట మాత్రమే కనిపిస్తుంది. ఎందుకంటే సూర్యుడు అస్తమించినప్పుడు చంద్రుడు ఉదయిస్తాడు. సూర్యుడు ఉదయించినప్పుడు అస్తమిస్తాడు. చంద్రుడు రోజుకు 12 గంటలు హొరిజోన్ పైన ఉంటాడు. కానీ దాని ప్రదర్శన ఎల్లప్పుడూ పగటి సమయాలతో సమానంగా ఉండకపోవచ్చు. శీతాకాలంలో పగటి సమయం తక్కువగా ఉంటుంది. అందువల్ల పగటిపూట చంద్రుడు కనిపించడానికి తక్కువ సమయం ఉంటుంది. పగటిపూట చంద్రుడిని చూడటానికి ఉత్తమ సమయం మొదటి త్రైమాసికం (అమావాస్య తర్వాత మొదటి వారం), మూడవ త్రైమాసికం (పౌర్ణమి తర్వాత మొదటి వారం). మొదటి త్రైమాసికంలో మధ్యాహ్నం సమయంలో తూర్పు ఆకాశంలో చంద్రుడు ఉదయిస్తున్నట్లు మనం చూడవచ్చు. మూడవ త్రైమాసికంలో ఇది పశ్చిమ ఆకాశంలో అస్తమిస్తూ ఉదయం వేళలో కనిపిస్తుంది. ఈ దశ సూర్యుడితో పాటు ఆకాశంలో చంద్రుడు ఎక్కువగా కనిపించే రోజుల్లో.. రోజుకు సగటున ఐదు నుండి ఆరు గంటలు ఉంటుంది.చంద్రుడు కనిపించే సమయాన్ని ప్రభావితం చేసే మరొక దృగ్విషయం భూమిపై వెలుగు. చంద్రుడు పగటిపూట నెలవంక నుండి త్రైమాసిక దశ వరకు ఆకాశంలో ఎక్కువగా కనిపిస్తాడు. కానీ పగటిపూట పౌర్ణమి దశను సూర్యుడు అస్తమించే ముందు మాత్రమే చూడవచ్చు. చంద్రవంక దశలో అది సూర్యునికి దగ్గరగా ఉంటుంది. అందువల్ల మీరు చంద్రుని చీకటి వైపు కూడా చూడగలుగుతారు. చంద్రుని చీకటి వైపు భూమి నుంచి ప్రతిబింబించే కాంతిని పొందడం వల్లనే ఇది జరుగుతుంది . ఈ దృగ్విషయాన్ని చూడటానికి ఉత్తమ సమయం చంద్రవంక దశ. ఇది అమావాస్య మూడు లేదా నాలుగు రోజుల తర్వాత వస్తుంది.

# ఘోర ప్రమాదం.. 150 అడుగుల లోయలో పడిపోయిన బస్సు! 21 మంది మృతి



జమ్ము, మే 30: జమ్ము-కాశ్మీర్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడింది. ఈ ప్రమాదంలో 21 మంది మృతి చెందగా.. 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. హర్యాణాలోని కురుక్షేత్ర నుంచి ప్రయాణికులను తీసుకెళ్తున్న బస్సు జమ్ములోని అఖ్నూర్ వద్దకు రాగానే అదుపు తప్పి ఒక్కసారిగా లోయలో పడిపోయింది. రోడ్డుపై నుంచి దాదాపు 150 అడుగులో లోయలోకి బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదం కలిధర్ జిల్లాలో చోటు చేసుకుంది.ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ నుంచి ప్రయాణికులతో వెళ్తున్న బస్సు జమ్మూలోని అఖ్నూర్ తాండా సమీపంలో ప్రమాదానికి గురైంది. ప్రస్తుతం రెస్క్యూ టీం సహాయక చర్యలు చేపడుతోంది. శివ్ ఖోరీ ప్రాంతానికి యాత్రికులను తీసుకువెళుతుండగా ఈ ప్రమాం చోటు చేసుకుంది. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను జమ్మూలోని అఖ్నూర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ (జిఎంసి) ఆసుపత్రికి తరలించారు. అఖ్నూర్ సబ్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌కు మృతదేహాలను తరలించారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.